క్లుప్తంగా

పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలి

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో తాగు నీరు, స్నానపు గదుల్లో వేడి నీరు తదితర సమస్యలు వెంటడుతూన్నాయన్నారు. సరైన సమయానికి టీచర్లు రాక విద్య బోధన కూడ సక్రమంగా లేదని ఆరోపించారు. ఉన్నాతాధికారులు స్పందించి పాఠశాలలో సౌకర్యాలు కల్పించడంతో పాటు టీచర్లు సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడిగా చిరంజీవి



కాటారం: కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన డొంగిరి చిరంజీవి నియమితులయ్యారు. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుతో పాటు మండల నాయకులకు చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక



మహదేవపూర్: మహదేవపూర్ మండల ప్రెస్ క్లబ్ కమిటీని సీనియర్ పత్రికేయుడు సట్ల మురళి, జిల్లా యూనియన్ నాయకులు వేల్పుల వెంకటేష్, ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జాగరి అశోక్, ఉపాధ్యక్షుడిగా తుటి చేర్ల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ, సంయుక్త కార్యదర్శిగా చీర్లవంచ రమేష్, కోశాధికారిగా వీరగంటి రాజమౌళిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కాట్రేవుల లచ్చయ్య, పరమరాజుల శివకుమార్, నజీర్, ముబీన్, జమీల్, అడప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం, గాదరాంపల్లి, స్థంబంపల్లి, జీలపల్లి, వజినేపల్లి గ్రామాల్లో పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య, జాడి రాజయ్య, నవరాంనాయక్ తదితరులు ఉన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

వాజేడు: మండల పరిధిలోని కొప్పుసూరు గ్రామంలో మంగళవారం వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు గురించి వివరించారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు.

వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి



రేగొండ: సర్దార్ వల్లభాయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మొగుళ్లపల్లి: సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాము అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వల్లబాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. దేశ ఐక్యమాత్య సమగ్రతను కాపాడానికి వల్లబాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం దేశ సమగ్రతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ నేతాజీ, జలీల్, శివకుమార్ పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ కంప్యూటర్ అపరేటర్లు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేగొండ: రేగొండ మండలంలోని భాగిర్తిపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సూదం సాంబమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగూరి అనితారెడ్డి విద్యార్థులకు వర్చువల్ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ సమైఖ్యత దినోత్సవం సందర్భంగా క్రీడలు, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండా రమేష్, చెన్న సరిత, బండి చంద్రమౌళి, రఘుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ తిరుమల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సర్దార్ వల్లబాయి పటేల్, భరత మాతా వేషాధారణతో వారి గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి గుండెల్లి రాజయ్య మాట్లాడుతూ.. భారతదేశంలో ఉన్న రాష్ట్రాలన్నింటినీ ఏకం చేసి ఒకే దేశంగా చేసిన ఘనత సర్దార్ వల్లబాయ్ పటేల్‌కే దక్కుతుందన్నారు. దేశ ఐక్యతకు, సమగ్రత భద్రత కాపాడటానికి విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులు రాజాక్, వి.పవిత్ర, జె.సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

కాటారం: జాతీయ సమైఖ్యతా దివాస్‌ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కాటారం: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది



మొగుళ్లపల్లిలో..



టేకుమట్ల: వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో చిన్నారులు

‘ఆరు గ్యారంటీ’లతో ప్రజలకు మేలు



చిట్యాల: పాసిగడ్డతండాలో ప్రచారం చేస్తున్న సత్యనారాయణరావు



మొగుళ్లపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యనారాయణరావు

చిట్యాల: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో నిరుపేద ప్రజలకు ఎంతగానో మేలు కలుగుతుందని ఆ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని దూత్‌పల్లి, లక్ష్మీపూర్‌తండా, ఒడితల, పాసిగడ్డతండ, గోపాలపూర్, వెంకటేశ్వర్లపల్లి, పాసిగడ్డతండ, ముచినిపర్తి, చల్లగరిగ, భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామాలలో ప్రజాదీవెన యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే హామీల అమలు

మొగుళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గండ్ర సత్యనారాయణరావు గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో పడిదల ప్రకాశ్‌రావు, ఎలేటి శివరెడ్డి, గుండారపు తిరుపతి, నడిగొటి రాము, మోరె జయపాల్‌రెడ్డి, బద్దం మోహన్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నిశిధర్ రెడ్డి

రేగొండ: కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని రావులపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లిలో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, లింగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు నాయకులు రమణారెడ్డి, పున్నం రఘు, శంకర్, క్రాంతి, వరప్రసాద్, మల్లారెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు



చిట్యాల: చల్లగరిగలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

చిట్యాల: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మండలంలోని చల్లగరిగ, చింతకుంట రామయ్యపల్లి గ్రామాలను మంగళవారం సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు స్వయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే పోలీసులకు లేదా 100కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు, బైండోవర్లు కొనసాగుతాయని అన్నారు. జిల్లాలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట డీఎస్పీ రాములు, సీఐ వేణుచందర్, చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ, గణపురం ఎస్సైలు జంగిలి రమేష్, జాడి శ్రీధర్, సుధాకర్, శ్రీకాంత్‌రెడ్డి, సాంబమూర్తి ఉన్నారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

రేగొండ: ఎన్నికల్లో రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. చిట్యాల సర్కిల్ పరిధిలోని 126 మంది రౌడీషీటర్లకు మంగళవారం రేగొండ మండలకేంద్రంలో డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల్లో నేరాలకు పాల్పడినా, గొడవలకు దిగినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ వేణుచందర్, ఎస్ఐలు శ్రీకాంత్ రెడ్డి, సాంబమూర్తి, సుధాకర్, రమేష్, శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

‘ప్రత్యర్థులకు ఓటమి భయం’



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పలిమెల: ప్రత్యర్థులకు ఓటమి భయం పుట్టిందని, అందుకే దేశ నాయకులను పిలుచుకొని ప్రచారం చేసుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ మంథని ప్రచార కమిటీ చైర్మన్ సెగ్గెం రాజేష్ అన్నారు. మంగళవారం మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించి అనంతరం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ.. మధన్న గెలుస్తున్నాడని కారణంతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన మధన్న గెలుపు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో ముకునూరు సర్పంచ్ ఆలం సత్యనారాయణ, నాయకులు కుమ్మరి తిరుపతి, కలుగూరి సమ్మయ్య, పడాల రమేష్, మహేష్, కుమ్మరి సారయ్య, అనపర్తి కిష్టస్వామి, మధు, సురేష్, బాలు, ఎర్ని సుధాకర్, పాగె సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరమణారెడ్డి



రేగొండ: కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ: కేసీఆర్ పాలనలోనే గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాలలో భాగంగా కొత్తపల్లి గోరి మండలంలోని నిజాంపల్లి, కొత్తపల్లిగోరి, రాజక్కపల్లి, చిన్నకోడేపాక, దామరంచపల్లి గ్రామాలలో భూపాలపల్లి ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి పర్యటించారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో వివిద పార్టీల నుండి చేరిన నాయకులకు వారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ మళ్లీ ఒకసారి అవకాశం ఇస్తే మీకు సేవకుడిగా పని చేస్తానన్నారు. జెడ్పీటీసీ సాయిని విజయ, పీఏసీఎస్ చైర్మన్ విజ్జన్ రావు, మండల అధ్యక్షుడు మటిక సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఎంపీటీసీ హమీద్ నాయకులు తిరుపతి, విష్ణు, శంకర్, మోహన్‌రావు, కిరణ్, రాజు, సుమన్ పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు పొలాల సరోత్తంరెడ్డి, అడగాని రామారావు, సంగి రవి, సట్ల రవి, పోతనవేని ఐలయ్య, గునిగంటి మహేందర్, ఆకునూరి తిరుపతి, ఆది రఘు, నిమ్మల స్వామి పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిను గెలిపించాలని కోరుతూ.. పట్టణంలోని 30వ వార్డులో భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు చిత్రజన్, ప్రధాన కార్యదర్శి గిట్ల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పేసరు బాపురెడ్డి, కోశాధికారి ఈరగొని రాములు, పార్టీ నాయకులు మారం కొమురయ్య, పెరటి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, సర్పంచ్ మోటె ధర్మారావు ఆధ్వర్యంలో గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముడుపు రవి, నర్సింహరెడ్డి, జనార్ధన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

భూపాలపల్లి అర్బన్: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమయణారెడ్డిను గెలిపించాలని కోరుతూ.. పట్టణంలోని 30వ వార్డులో భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు చిత్రజన్, ప్రధాన కార్యదర్శి గిట్ల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పేసరు బాపురెడ్డి, కోశాధికారి ఈరగొని రాములు, కొముర‌య్య, పెరటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రవీందర్‌కు జాతీయ సేవారత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న రవీందర్

మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ చాట్ల రవీందర్ జాతీయ సేవారత్న అవార్డు అందుకున్నాడు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన రవీందర్ సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సేవారత్న అవార్డు అందుకున్నారు. అనంతరం రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. తనకు అవార్డు వచ్చేందుకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు తాటికంటే ఐలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామికి రవీందర్ ధన్యవాదాలు తెలిపారు.

మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేష్

మల్హర్: గ్రామస్తులు మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ అన్నారు. మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీలోని పీవీనగర్‌లో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. గుడుంబా తయారీకి దూరంగా ఉండాలని సూచించారు. ఎలక్షన్ సమయంలో గొడవలకు దిగకూడదని, ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా సహరించాలని కోరారు. గ్రామల్లో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సివిల్, టీఎస్ఎస్‌పీ పోలీసులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం: వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సుచరిత గ్రామస్తులకు సూచించారు. మంగళవారం మండలంలోని రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోగుపల్లి హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లోని పాప్కాపూర్ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత గ్రామస్తులకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు డెంగీ జ్వరాలు వచ్చిన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చలికాలంలో వాతావరణ మార్పు వల్ల వచ్చే జ్వరం, జలుబు, దగ్గు లాంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఎల్లప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్ జైల్ బాబు ఉన్నారు.

ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్యపరీక్షలు



మహిళలతో వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎస్సీ మర్రిగూడెం ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలకు ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 83 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. 54 మంది వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అభివృద్ధి ప్రదాత ఇందిరాగాంధీ



మహాముత్తారం: ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



భూపాలపల్లి రూరల్: ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మహాముత్తారం: పేదల ప్రజల అభివృద్ధి ప్రదాత ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతిని మండలంలోని పెగడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, యూత్ అధ్యక్షుడు వంశీరాజ్, నాయకులు దుర్గయ్య, రాజారాం, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు, మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టరాని వారు అన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి పేద ప్రజల అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప మహనీయురాలు ఇందిరాగాంధీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ఇందిరా గాంధీ వర్ధంతిని మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ఆకుదరి సరోవరం, అనురాగ్, కార్తీక్, మహేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.